
శివుడికి అభిషేకానికి ఎర్దండిలో గోదావరి జలాలు తీసుకొస్తున్న గ్రామస్తులు


మెట్‌పల్లిలో స్వామివారి కల్యాణం


మల్లాపూర్: సోమేశ్వర స్వామి కల్యాణంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు


కోరుట్లలో స్వామివారికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్


ఆత్మకూర్‌లో శివపార్వతుల కల్యాణం


కొత్త దాంరాజ్‌పల్లిలో భక్తుల కొడెమొక్కులు


సిరికొండ మహాదేవస్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు


పొలాస పౌలస్తేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు


బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం


రాయికల్‌లో పుణ్యాహవచనం నిర్వహిస్తున్న అర్చకులు

హర హర మహాదేవ.. శంభో శంకరా..



జగిత్యాల/జగిత్యాలరూరల్/కోరుట్ల/రాయికల్/ కోరుట్లరూరల్/ మెట్‌పల్లి/సారంగాపూర్ / ధర్మపురి/ గొల్లపల్లి/ మెట్‌పల్లి రూరల్/బుగ్గారం/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/కథలాపూర్ /మల్యాల: మహా శివరాత్రి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయాలన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. భక్తులు శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. శివ పార్వతుల కల్యాణానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. ఆలయాల్లో మహారుద్రాభిషేకం, లింగోద్భవ పూజలు పూజారులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.


ధర్మపురి: అక్కపెల్లి లో భక్తుల రద్దీ


అక్కపెల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కల్యాణం


జగిత్యాలలో భోగ శ్రావణి పూజలు


కొత్తపేటలో స్వామివారికి భక్తుల అభిషేకం


కొడిమ్యాలలో భక్తుల పూజలు

క్లుప్తంగా

సీఐని కలిసిన అంబేడ్కర్ సంఘం నాయకులు


సీఐని సన్మానిస్తున్న నాయకులు

కోరుట్ల: కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ సురేశ్ బాబును ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘ నాయకులు శుక్రవారం కలిసి సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘ డివిజన్ సంఘం అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి నరేశ్,బలిజ రాజరెడ్డి, దేవయ్య, రంగయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడిగా సలీం

కోరుట్ల: కోరుట్ల పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎంఏ సలీం నియమితులయ్యాడు. ఈ సందర్భంగా సలీం శుక్రవారం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర సేవాదళ్ ఇన్‌చార్జి నీల కంఠేశ్వర్ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, నాయకులు జువ్వాడి కృష్ణారావు, గంగాధర్ గౌడ్, కొంతం రాజంకు కృతజ్ఞతలు తెలిపాడు.

మీ సేవా కోసం 32 దరఖాస్తులు

కథలాపూర్: మండలంలోని ఇప్పపెల్లిలో మీ సేవా కేంద్రం ఏర్పాటుకు నోటిఫికేషన్ రావడంతో 32 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ ముంతాజొద్దీన్ శుక్రవారం తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్‌ఎంపీ సంఘం మండల అధ్యక్షుడిగా మహేందర్


మహేందర్

కథలాపూర్: ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడిగా ఊట్‌పెల్లి గ్రామానికి చెందిన ఏజీబీ మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. కథలాపూర్‌లో సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా వాసాల వినోద్, కార్యదర్శిగా అల్లకొండ విజయ్‌గౌడ్, కోశాధికారిగా గుంటుక సురేశ్, సలహాదారులుగా చిలుక రాజేంద్రప్రసాద్, వ్యాసమహర్షి, జక్కని గణేశ్, శ్రీనివాస్‌రావు, రామాంజనేయులు, ముగ్దుం పాషా, గోవర్ధన్, రాజేందర్ ఎన్నికయ్యారు.

కోటేశ్వరుని దర్శనానికి బారులు


కోటేశ్వర స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

వెల్గటూర్ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కోటి లింగాలలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటేశ్వరుని దర్శనానికి భక్తులు బారులు తీరారు. శుక్రవారం ఉదయం నుండే కోటిలింగాల వెళ్లే దారులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. దీంతో ఆలయానికి వెళ్లే దారిలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దారులన్నీ ట్రాఫిక్‌తో నిండిపోవడంతో భక్తులు కాలినడకన పొలంగట్ల పైనుండి నడిచి వెళ్లి గోదావరీ నదిలో స్నానాలాచరించి కోటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారితో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు.

పెగడపల్లి రాజన్న ఆలయంలో..


పెగడపల్లిలో రాజేశ్వర స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

పెగడపల్లి: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు వెంగళాయిపేట శివాలయం శుక్రవారం భక్త జనంతో పోటెత్తాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా శివరాత్రి అభిషేకాలు, హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనం చేసుకున్నారు. మాజీ మంత్రి ఈశ్వర్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పూజరులు గుండి శ్రీనివాస్ శర్మ, రాజుశర్మ, వినయ్ శర్మ, చల్ల మధూకర్‌ల ఆధ్వర్యంలో మంత్రోఛ్చారణల మధ్య శాస్త్రోపేతంగా శివపార్వతుల కళ్యాణోత్సవం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు రథోత్సవం, అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మహిళా దినోత్సవ సంబరాలు


ఆత్మనగర్‌లో మహిళలను సన్మానిస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మనగర్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలను మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సన్మానించారు.మహిళలు అన్నింటిలో ముందుండాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

రాయికల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలో పారిశుధ్య కార్మికులను శుక్రవారం కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

వైభవంగా శ్రీ కనకసోమేశ్వర స్వామి జాతర


సోమేశ్వర కొండపై స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ కనకసోమేశ్వర స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు సోమేశ్వర కొండపైకి తరలివచ్చారు. సోమేశ్వర(శివ) దీక్షదారులు మొదటగా కోనేరులో పుణ్యస్నానం ఆచరించి సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మల్లాపూర్‌లోని పురవీధుల గుండా శ్రీ కనకసోమేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించి సోమేశ్వర కొండపైన గల ఆలయానికి తరలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం శ్రీ కనక సోమేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు బల్యపెల్లి ప్రభాకర్‌శర్మ, శశికాంత్‌శర్మ, సోమేష్‌శర్మలు స్వామి వారి కల్యాణంను కన్నుల పండుగగా, వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, లింగోద్భవ కాల పత్రిపూజలు నిర్వహించారు.

మా ఊరి దేవుడు.. రాయేశుడు


దట్నూర్‌లో రాయేశుని బోరును శుభ్రం చేస్తున్న గ్రామస్తులు

గొల్లపల్లి: ఆ ఊరిలో పూర్వం శివుడికి విశేష పూజలు జరిగేవి. గ్రామస్తులు ప్రతీ శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేసేవారు. దీంతో ఆ గుట్ట బోరును రాయేశుని బోరుగా పిలిచేది. బోరుకు ఆ పేరు ఎందుకు వచ్చిందనేది పాత తరం వారికి తప్పా ఈ తరం వారికి తెలియదు. అక్కడ పూజలు చేసి దాని చరిత్రను నేటి తరం లోకానికి చాటాలని అనుకునుడే తప్ప ఎప్పుడు ముందుకు రాలేదు. సాక్షిలో గురువారం 'శివపూజకు నోచుకోని రాయేశుని బోరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో గ్రామస్తులు ముందస్తుకు వచ్చి ఆలయ పరిసరాలను శుభ్ర పరిచారు.ఓ పండితుడి సూచనలు పాటించి గోవుతో పరిసరాలను తిప్పి సంప్రోక్షణ చేశారు. ముళ్ల పొదల్లో ఉన్న శివలింగాన్ని బయటకు తీసి గంగాజలంతో శుభ్రపరిచారు. అనంతరం పంచామృతములతో అభిషేకం చేసి పూజలు నిర్వహించారు.

గుడి నిర్మాణానికి ఏర్పాట్లు..

పురాతన రాయేశుని బోరుగా పిలువబడి పూజకు నోచుకుని రాయేశుని బోరుకు గుడి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. చందాలు,విరాళాలతో పురాతనమైన రాయేశుని బోరును వినియోగంలోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: అంతర్గాం, చల్‌గల్ సబ్‌స్టేషన్లలో పరిధిలోని మోతె, వెల్దుర్తి, గొల్లపల్లి, అంతర్గాం, ఒడ్డెరకాలనీ, అంబారిపేట, చల్‌గల్, మోరపల్లి, చెర్లపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ దొంతి శ్రీధర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కళానగర్, సుల్తాన్‌పురా, రాంనగర్, దీన్‌దయాళ్‌నగర్, రబ్బానిపురా, ఆదర్శనగర్, దుబ్బవాడ, కొత్త బస్టాండ్, బాలకృష్ణ నగర్, రేగుంట, వెంకట్రావ్‌పేట, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ రవి తెలిపారు.

రాయికల్: పట్టణంతో పాటు, మండలంలోని మైతాపూర్, కుమ్మరిపల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ అర్జున్ తెలిపారు.

సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు


వృద్ధులతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు చేస్తున్నానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పావని ఆస్పత్రిలో జగిత్యాలకు చెందిన 15 మంది వృద్ధులకు ఉచిత శస్త్ర చికిత్సలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలెవరైనా ఉంటే వచ్చి ఆపరేషన్లు చేయించుకోవాలన్నారు.

పాత బస్టాండ్‌లో తాగునీటికి ఇబ్బందులు


రాయికల్ పాత బస్టాండ్

రాయికల్: పట్టణలలోని పాత బస్టాండ్, గాంధీ చౌక్, శివాజీ ఏరియాలో తాగునీటి కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు రోజుకీ ఎండలు తీవ్రతరం అవుతున్న సమయంలో రాయికల్ పాతబస్టాండ్‌లోకి వచ్చే మండలంలోని 32 గ్రామాలకు చెందిన ప్రయాణికులకు తాగునీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటిని కొనుక్కునే పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసేవారు. కానీ ఇంతవరకు చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ , వివిధ యువజన సంఘాలు స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడు మూడు గ్రామాల్లో జాతర ఉత్సవాలు

కథలాపూర్: మండలంలోని పోతారంలో లొంక రామన్న, అంబారిపేటలో ఓంకారేశ్వరస్వామి, చింతకుంటలో తారకేశ్వరస్వామి జాతరలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రతినిధులు తెలిపారు. జాతర ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.